జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 179 విశాఖపట్నం | సోమవారం 15 మార్చి 2021 | 8 పేజీలు | వెల : 5.00

# ప్రజా మద్దతు ఫ్యాన్‌కే

## మున్సిపల్ ఎలక్షన్‌లో వైఎస్సార్‌సిపి క్లీన్ స్వీప్



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి** : మున్సిపల్ ఎన్నికల చరిత్రలో వైఎస్సార్‌సీపీ సరికొత్త రికార్డ్ సృష్టించింది. అన్ని జిల్లాల్లోనూ వైఎస్సార్‌సీపీ హవా కొనసాగించింది. ఫ్యాన్ దూకుడుకు టీడీపీ, బీజేపీ, జనసేన సోదిలో లేకుండా పోయాయి. మొత్తం 11 కార్పొరేషన్లు వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుంది. విశాఖపట్నం, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు, విజయనగరం, ఒంగోలు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, వైఎస్సార్ కడప, అనంతపురం కార్పొరేషన్ వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించింది. ఇక 75 మున్సిపాలిటీల్లో ఇప్పటివరకూ వైఎస్సార్‌సీపీ 74 స్థానాలను దక్కించుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అనంతపురం కార్పొరేషన్‌లో టీడీపీ ఖాతా తెరవలేదు. ధర్మవరం మున్సిపాలిటీలోనూ టీడీపీ సున్నా. గుత్తిలో ఒకటి, రాయదుర్గంలో 2 సీట్లతో టీడీపీ సరిపెట్టుకుంది. చిత్తూరు జిల్లా పుంగనూరులో టీడీపీకి సున్నా వార్డులు. యనమల రామకృష్ణుడు సొంతూరు తునిలో కూడా టీడీపీ ఖాతా తెరవలేదు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట, రామచంద్రాపురంలో ఒక్క వార్డుతో.. పెద్దాపురం, గొల్లప్రోలులో రెండు వార్డులతో టీడీపీ సరిపెట్టుకుంది.

**కృష్ణా జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ క్లీన్‌స్వీప్**

విజయవాడ, మచిలీపట్నం కార్పొరేషన్లు వైఎస్ఆర్‌సీపీ కైవసం. కృష్ణా: ఉయ్యూరు మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం. ఉయ్యూరు (20): వైఎస్ఆర్‌సీపీ -16, టీడీపీ -4. కృష్ణా: నందిగామ మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం. నందిగామ (20): వైఎస్ఆర్‌సీపీ -13, టీడీపీ -6, జనసేన -1. కృష్ణా: నూజివీడు మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం నూజివీడు (23): వైఎస్ఆర్‌సీపీ -21, టీడీపీ -1, బీజేపీ -1. విశాఖ కార్పొరేషన్ వైఎస్ఆర్‌సీపీ కైవసం. విశాఖ కార్పొరేషన్ (98): వైఎస్ఆర్‌సీపీ -58, టీడీపీ -30, జనసేన -3. విశాఖ కార్పొరేషన్ (98): బీజేపీ -1, సీపీఐ -1, సీపీఐ(ఎం) -1, ఇతరులు -4

**యలమంచిలి మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం**

యలమంచిలి (25):వైఎస్ఆర్‌సీపీ -23, టీడీపీ -1, ఇతరులు -1 నర్సీపట్నం మున్సిపాలిటీ వైఎస్ఆర్ సీపీ కైవసం, నర్సీపట్నం (28): వైఎస్ఆర్‌సీపీ -14, టీడీపీ -12, ఇతరులు -2. అనంతపురం జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ క్లీన్‌స్వీప్ అనంతపురం కార్పొరేషన్ వైఎస్ఆర్‌సీపీ కైవసం. అనంతపురం కార్పొరేషన్ (50): వైఎస్ఆర్‌సీపీ -48, ఇతరులు -2. రాయదుర్గం మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం రాయదుర్గం (32): వైఎస్ఆర్‌సీపీ -30, టీడీపీ -2. మడకశిర మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం మడకశిర (20): వైఎస్ఆర్‌సీపీ -15, టీడీపీ -5 కల్యాణదుర్గం మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం కల్యాణదుర్గం (24): వైఎస్ఆర్‌సీపీ -20, టీడీపీ -4 గుత్తి మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం గుత్తి (25): వైఎస్ఆర్‌సీపీ -24, టీడీపీ-1 పుట్టపర్తి మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం పుట్టపర్తి (20): వైఎస్ఆర్‌సీపీ -14, టీడీపీ -6 ధర్మవరం మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం ధర్మవరం (40): వైఎస్ఆర్‌సీపీ -40, టీడీపీ -0 హిందూపురం మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం హిందూపురం (38): వైఎస్ఆర్‌సీపీ -29, టీడీపీ -6, బీజేపీ -1, ఎంఐఎం -1, ఇతరులు -1 కదిరి మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం కదిరి (36): వైఎస్ఆర్‌సీపీ -30, టీడీపీ -5, ఇతరులు -1 గుంతకల్లు మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం గుంతకల్లు (37): వైఎస్ఆర్‌సీపీ -28, టీడీపీ -7, సీపీఐ -1, ఇతరులు -1 తాడిపత్రి: వైఎస్ఆర్‌సీపీ -16, టీడీపీ 18, సీపీఐ 1, ఇతరులు 1 గుంటూరు జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ క్లీన్‌స్వీప్ గుంటూరు కార్పొరేషన్ వైఎస్ఆర్‌సీపీ కైవసం గుంటూరు (57): ఎస్ఆర్‌సీపీ-45, టీడీపీ-8, బీజేపీం 4, ఇతరులు 2 తెనాలి మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం తెనాలి (40): వైఎస్ఆర్‌సీపీ-32, టీడీపీ -8 చిలకలూరిపేట మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం చిలకలూరిపేట (38): వైఎస్ఆర్ సీపీ-30, టీడీపీ-8 రేపల్లె మున్సిపాలిటీ వైఎస్ఆర్‌సీపీ కైవసం రేపల్లె (28): వైఎస్ఆర్‌సీపీ-26, టీడీపీ-2 సత్తెనపల్లి మున్సిపాలిటీ వైఎస్ ఆర్‌సీపీ కైవసం మిగతా 6లో..

## మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తుడిచిపెట్టుకుపోయింది : బొత్స



**తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి** : మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించిందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తుడిచిపెట్టుకుపోయిందని తెలిపారు. సీఎం జగన్ పాలనకు ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. 22 నెలల సంక్షేమ సీఎం పాలనకు ప్రజలు ఘన విజయం అందించారని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి, నిజాయితీ, నిబద్ధతకు ప్రజలెప్పుడూ మద్దతు ఇస్తారని వ్యాఖ్యానించారు. ఎక్కడా ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ప్రజల వద్దకు వెళు_న్నామని చెప్పారు. టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా, దౌర్జన్యాలు చేసినా ప్రజలు వైఎస్సార్‌సీపీనే నమ్మారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా స్పందిస్తున్నామని, ప్రజలపై తనకు నమ్మకం ఉందని జగన్ చెప్పారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని చేసినా ప్రజలు తమవైపే ఉన్నారని సీఎం చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ విజయాన్ని ఇచ్చిన పట్టణ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా బాధ్యతగా పని చేస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మేయర్, చైర్మన్ ఎంపిక పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో..

## దేశంలో ఫస్ట్ ఏసీ రైల్వే టర్మినల్



**బెంగళూరు, ప్రజాపాలన ప్రతినిధి** : రైల్వే టెర్మినల్ ను దేశంలోనే తొలిసారిగా సెంట్రలైజ్డ్ ఎయిర్ కండీషనింగ్, తదితర అధునాతన సదుపాయాలతో నిర్మించారు. దీనికి ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేరును పెట్టారు. దేశంలోనే మొట్టమొదటి ఏసీ టర్మినల్ నిర్మాణానికి రూ.314 కోట్ల ఖర్చు అయ్యింది. ఈ నెలాఖరులో

## నేడు, రేపు బ్యాంకుల సమ్మె: లావాదేవీలపై తీవ్ర ప్రభావం?!



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి** : ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సోమ, మంగళవారాల్లో బ్యాంకింగ్ సేవలు స్తంభించిపోనున్నాయి. రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులంతా ఈ నెల 15, 16 తేదీల్లో సమ్మె చేయనున్నారు. ఇప్పటికే ఈ నెల 13న రెండో శనివారం, 14న ఆదివారం బ్యాంకింగ్ సేవలు ఉండవు. ఇక సోమ, మంగళవారాల్లో ఉద్యోగుల సమ్మె వల్ల వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి. దాదాపు పది లక్షల మంది బ్యాంకింగ్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొననున్నారు. దీంతో బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావమే కనిపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకించి వివిధ బ్యాంకుల శాఖల్లో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్‌ల క్లియరెన్స్, రుణ దరఖాస్తులకు ఆమోదం వంటి సేవలు స్తంభించనున్నాయి. అయితే ఆయా బ్యాంకుల ఏటీఎం సేవలు యథాతథంగా కొనసాగనున్నాయని వాటి యాజమాన్యాలు పేర్కొన్నాయి. హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, మిగతా 2లో..

## సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచారు : ఎమ్మెల్యే రోజా



**చిత్తూరు, ప్రజాపాలన ప్రతినిధి** : వైసిపి ఎమ్మెల్యే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంతపార్టీ వారే వెన్నుపోటు పొడిచినా రెండు మున్సిపాలిటీల్లో గెలిచామని అన్నారు. రెబల్స్‌తో నామినేషన్ వేయించిన వారికి ఇదే తన వార్నింగ్ అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల కంటే సొంత పార్టీ నుంచే తనకు ఇబ్బంది ఎదురైందని చెప్పారు. చైర్మన్ సీటు కాదు కదా.. మున్సిపల్ కార్యాలయం గేటు కూడా తాకలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఉంటూ వ్యతిరేకంగా పని చేసిన వారిని తొక్కిపడేశామని అన్నారు. పార్టీలో ఉంటూ చీడపురుగుల్లా పని చేసిన వారిని ఏరివేయాలని అన్నారు. ప్రతిపక్షాన్ని ప్రజలు తుక్కుగా ఓడించారని పేర్కొన్నారు.

## బెదిరింపులతోనే వైసిపి గెలిచింది : పవన్



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి** : బెదిరింపుతోనే వైసిపి ఎక్కువ స్థానాల్లో గెలిచిందని జనసేనాని పవన్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఆదివారం ఆయన స్పందిస్తూ.. పైన పేర్కొనట్లు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థులు తమకు ఓటేయకపోతే సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరించారని, రేషన్‌కార్డులు, పింఛన్లు, విద్యా పథకాలు ఆపేస్తామని బెదిరించారని అన్నారు.



# దేశంలో ఫస్ట్ ఏసీ రైల్వే టర్మినల్

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించడానికి ఏసీ రైల్వే టర్మినల్ సర్వం సిద్ధమైంది. "భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేరుతో బెంగళూరులో నిర్మించిన తొలి ఏసీ రైల్వే టర్మినల్ త్వరలో ప్రజలకు వినియోగంలోకి రానున్నదని" రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ ట్వీట్ చేశారు. బెంగళూరుతో అనుసంధానానికి మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో బయప్పనహళ్లిలో న్యూ కోచ్ టర్మినల్ నిర్మాణానికి 2015-16లో ప్రణాళిక సిద్ధం చేశామని సౌత్ వెస్ట్రన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చెప్పారు. భారతదేశంలో మొట్ట మొదటి ఈ సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్డ్ రైల్వే టెర్మినల్ ను బెంగళూరు విమానాశ్రయం తరహాలో నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ స్టేషన్ నుంచి ప్రతిరోజు 50 రైళ్లను నడపనున్నారు. 4,200 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ టర్మినల్ రోజు 50 వేల మంది వరకు స్టేషన్‌ను సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది. టెర్మినల్ లోఏడు ప్లాట్‌ఫారమ్‌లు, 3 పిట్ లైన్లు ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం రెండు సబ్‌వేలు, ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, వీఐపీ లాంజ్, ఫుడ్ కోర్టు, అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాలు, రియల్ టైం ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టం తదితర వసతులు కల్పించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# 'ఇక టీడీపీ లేదు, దాని తోక పార్టీలు లేవు'



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో వైఎస్సార్‌సీపీ ఘనవిజయంతో ముందుకు వెళుతోందని పార్టీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అంబటి రాంబాబు తెలిపారు. పట్టణ ఓటర్లు 20 మాసాల తర్వాత తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారని అన్నారు. అర్బన్‌లో తనకేదో బలముందని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రచారం పేరిట ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేసి గెలవాలని అనుకున్నాడని మండిపడ్డాడు. 21 మాసాల సీఎం జగన్ పరిపాలనకు ప్రజలు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజలు సీఎం జగన్‌కు పట్టం కట్టారని తెలిపారు. ఇంత బ్రహ్మాండమైన విజయం ఏ అధికార పక్షానికి రాలేదని, ఇంత వైఫల్యం ఏ ప్రతిపక్షానికి రాలేదని తెలిపారు. రాష్ట్రంలో నిజమైన హీరో వైఎస్ జగన్ అని ప్రజలు నిరూపించారని అంబటి తెలిపారు. చంద్రబాబు, ఆయన కుమారుడు ఫలితాలు వస్తున్న వేళ ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. పాచి పనులు చేసుకోవడానికి హైదరాబాద్ వెళ్లారా అని ప్రశ్నించారు. బాబు ఈవీఎం టాంపరింగ్ అన్నాడు. కానీ బ్యాలెట్ పేపర్‌లోను అదే మెజార్టీ వచ్చిందని తెలిపారు. ఏకగ్రీవాలు అని విమర్శించారు, ఏకగ్రీవాలు కానీ చోట కూడా అలాంటి ఫలితాలే వస్తున్నాయని అంబటి తెలిపారు. దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్, సొంత పుత్రుడు లోకేష్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో టీడీపీ తుక్కు తుక్కుగా ఓడిపోయిందని, రాష్ట్రంలో ఈ దెబ్బతో టీడీపీ కనుమరుగైపోయిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షమే లేనటువంటి పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఏ ఎన్నికల్లో అయినా వైఎస్సార్‌సీపీదే విజయమని చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌ని ఎదుర్కొనే పార్టీ ఏదీ లేదని అంబటి స్పష్టం చేశారు. 2019 సాధారణ ఎన్నికల్లో కంటే ఎక్కువ ప్రేమను ప్రజలు ఈ ఎన్నికల్లో చూపించారని అంబటి తెలిపారు. ఇక టీడీపీ లేదు, దాని తోక పార్టీలు లేవని చెప్పారు. టీడీపీనే ప్రజలు నమ్మలేదని, ఇక వాళ్ల మేనిఫెస్టోని ఎలా నమ్ముతారని ఎద్దేవా చేశారు. ఇవాళ ఓటమి టీడీపీ పతనానికి నాంది అన్నారు. వైజాగ్, విజయవాడతో సహా అన్ని చోట్లా ప్రజలు పౌరుషం చూపించారని తెలిపారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే అమరావతికి ప్రజల మద్దతు లేనట్టే అన్నాడని, మరి గుంటూరు, విజయవాడ ప్రజలు అమరావతికి మద్దతు ఇవ్వలేదని స్పష్టమవుతోందని అంబటి తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తుడిచిపెట్టుకుపోయింది : బొత్స

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయిస్తారని చెప్పారు. టీడీపీని ఒక సామాజికవర్గ పార్టీగా మారుస్తున్నారని సొంత పార్టీ వారే అంటున్నారని తెలిపారు. మాయ మాటలు, మోసం చేసే వ్యక్తికి ఓటు ఎలా వేస్తారని అన్నారు. అమరావతి, విశాఖ ఉక్కు అంటూ బాబు రాజకీయం చేయబోయాడని అందుకే ప్రజలు ఆయన ఆలోచనకు బుద్ధి చెప్పారని తెలిపారు. తండ్రీకొడుకులు ఎలా మాట్లాడారో రాష్ట్రమంతా చూశారని బొత్స మండిపడ్డారు.

# పిరికిపందలకు తలొగ్గేది లేదు: వీల్‌చైర్‌లోనే రోడ్‌షో



**కోలకతా ప్రజాపాలన ప్రతినిధి :** తృణమూల్ కాంగ్రెస్ చీఫ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిమమతా బెనర్జీ (66) చెప్పినట్టుగానే వీల్ చెయిర్‌లో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచారాన్ని ఆపేది లేదనీ వీల్ చైర్‌లోనే ప్రజలను కలుస్తానని ప్రకటించిన మమత ఆదివారం కోల్‌కతాలో భారీ రోడ్‌షోకు హాజరయ్యారు. నందిగ్రామ్‌లో ప్రచారం సందర్భంగా గాయపడిన మమతా నాలుగు రోజుల తరువాత, తొలి బహిరంగ కార్యక్రమానికి హాజరయ్యి కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ధైర్యంగా పోరాటం కొనసాగిస్తామంటూ ఆమె ట్వీట్ చేశారు. ఇంకా చాలా పెయిన్ ఉంది. కానీ ప్రజల బాధలు ఇంకా ఎక్కువగా భావిస్తున్నారు. తన పవిత్ర భూమిని రక్షించుకునే ఈ పోరులో చాలా బాధలు పడ్డాం. ఇంకా పడతాం.. కానీ పిరికిపందలకు తలొగ్గేది లేదని దీదీ ప్రకటించారు.

దాడి జరగలేదు : ఈసీ

మరోవైపు సీఎం మమతా బెనర్జీపై దాడి జరిగిందన్న వాదనను ఈసీ తోసిపుచ్చింది. ఆమె సెక్యూరిటీ సిబ్బంది వైఫల్యంగా కారణంగానే ఆమె గాయపడ్డారని ఈసీ వర్గాలు తాజాగా వెల్లడించాయి.

# పవన్ కల్యాణ్, లోకేష్ ఏపీకి టూరిస్టులు



**విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి :** టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, టీడీపీ, జనసేన, సీపీఐ, ఎల్లో మీడియా కలిసినా ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టారని ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. బేవర్స్ రాజకీయాలు చేసే వ్యక్తి సబ్బం హరి అంటూ మండిపడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్, మాజీ మంత్రి లోకేష్ బాబు ఏపీకి టూరిస్టులంటూ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా ఓటు అడగలేదు. అయినా ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారు. మూడు రాజధానులకు ప్రజలు మద్దతు తెలిపారు. చంద్రబాబు, పప్పు నాయుడు నీతి మాలిన రాజకీయాలు చేశారు. విజయవాడ, గుంటూరు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఎన్నికల ఫలితాల రోజు రాష్ట్రంలో లేకుండా పోయారు. 'ప్రజలు పాచి పనులు చేయడానికి వెళ్లారు' అంటున్న చంద్రబాబు హైదరాబాద్ మీరు ఎందుకు వెళ్లారు?. మీరు మీ కుమారుడు పాచి పనులు చేయడానికి హైదరాబాద్ వెళ్లారా?. చంద్రబాబు పుత్రుడు.. దత్త పుత్రుడు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారు. 2019లో గెలిస్తే ఈవీఎం ట్యాపింగ్ చేశారని చంద్రబాబు మాట్లాడాడు. ఈ గెలుపుపై చంద్రబాబు ఏమి సమాధానం చెబుతారు. ఓడిపోయిన స్థానాలపై సమీక్ష నిర్వహిస్తాము. పార్టీ గెలుపు కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు" అని అన్నారు.

# నేడు, రేపు బ్యాంకుల సమ్మె: లావాదేవీలపై తీవ్ర ప్రభావం?!

(మొదటిపేజీ తరువాయి)

ఇండస్ ఇండ్ బ్యాంక్ వంటి ప్రైవేట్ బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలు యధాతథంగా సాగనున్నాయి. కానీ దేశీయ బ్యాంకింగ్ రంగంలో వీటి వాటా మూడోవంతు మాత్రమే. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని తొమ్మిది ఉద్యోగ సంఘాల వేదిక ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. 2021-22 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనలను గత నెల ఒకటో తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు, సంస్థల ప్రైవేటీకరణ ద్వారా రూ. 1.75 లక్షల కోట్ల ఆదాయం సంపాదించుకోవాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించుకున్నది. ఇప్పటికే ఐడీబీఐ బ్యాంకును కేంద్రం ప్రైవేటీకరించింది. ఈ బ్యాంకులో మెజారిటీ వాటాను జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) కొనుగోలు చేసింది. గత నాలుగేండ్లలో కేంద్ర ప్రభుత్వం 14 ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. ప్రభుత్వ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కొన్ని బ్యాంకులను మాత్రమే కొనసాగించాలన్న దీర్ఘ కాలిక లక్ష్యంలో భాగంగానే రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలని కేంద్రం నిర్ణయించింది. మిగతా వాటిని విలీనం చేయడం లేదా పూర్తిగా ప్రైవేటీకరించనున్నది. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రక్రియ పూర్తయితే ప్రతియేటా వాటికి నిధులు సమకూర్చాల్సిన బాధ్యత కేంద్రానికి తప్పుతుంది. ఇదిలా ఉంటే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇచ్చిన సమ్మె పిలుపు ఉపసంహరణ కోసం ఈ నెల 4,9,10 తేదీల్లో అదనపు చీఫ్ లేబర్ కమిషనర్ వద్ద బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతలు జరిపిన చర్చల్లో ఎటువంటి సానుకూల సంకేతం లభించలేదని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం ఓ ప్రకటనలో తెలిపారు. కనుక 10 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొంటారని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం అంచనా వేశారు. ఉద్యోగ సంఘాల సమ్మె పిలుపు నేపథ్యంలో తమ శాఖలు, కార్యాలయాల్లో ఈ నెల 15, 16 తేదీల్లో లావాదేవీలపై ప్రభావం పడుతుందని దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తన కస్టమర్లకు సమాచారం ఇచ్చింది.

# కుష్బూకు టికెట్ ఇచ్చిన బీజేపీ.. థౌజండ్ లైట్స్ నియోజకవర్గం నుంచి బరిలోకి



**చెన్నై, ప్రజాపాలన ప్రతినిధి :** కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన సీనియర్ నటి కుష్బూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి రెడీ అవుతున్నారు. బీజేపీ నేడు విడుదల చేసిన తొలి జాబితాలో ఆమెకు చోటు లభించింది. చెన్నైలోని థౌజండ్ పిల్లర్ లైట్స్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్నారు. డీఎంకే నేత డాక్టర్ ఎజిలాన్‌ను ఆమె ఎదురొడ్డబోతున్నారు. తనకు టికెట్ దక్కడంపై కుష్బూ సంతోషం వ్యక్తం చేశారు. బీజేపీ చీఫ్ జేపీ నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయబోమనని హామీ ఇస్తూ ట్వీట్ చేశారు. అక్కడ కష్టపడి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతేడాది కాంగ్రెస్ పార్టీని వీడిన కుష్బూ.. సోనియాకు ఘాటు లేఖ రాశారు. పార్టీలో అణచివేత ధోరణి ఎక్కువ అయిపోయిందని దుమ్మెత్తి పోశారు. పార్టీలో అత్యున్నత స్థానాల్లో ఉన్న కొందరు నాయకులు, క్షేత్రస్థాయితో సంబంధం లేని, ప్రజల గుర్తింపు లేని వారు పార్టీ కోసం నిజాయతీగా పనిచేస్తున్న తనలాంటి వారిని అణచివేస్తున్నారని, పక్కన పెడుతున్నారని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేరడానికి ముందు కుష్బూ డీఎంకేలో ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే తొలిసారి. ఇక, మాజీ ఐపీఎల్ అధికారి అన్నమలైకి అరవకురుచి నియోజకవర్గం సీటు కేటాయించగా, బీజేపీ తమిళనాడు చీఫ్ ఎల్ మురుగన్ తరపురమ్ నుంచి, హెచ్ రాజా కరైకుడి నుంచి బరిలోకి దిగుతున్నారు. వనతి శ్రీనివాసన్ కోయంబత్తూరు సౌత్‌లో కమల్ హాసన్‌ను ఎదుర్కోనున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, ఇతర పార్టీలతో కలిసి బీజేపీ పోటీ చేస్తోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ అన్నాడీఎంకేతో కలిసే బీజేపీ పోటీ చేసింది. కానీ ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. ఈసారి 20 స్థానాల్లో బీజేపీ తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది.

# నా భర్తకు చేసిన అవమానమే ఇప్పుడు వాళ్లకు: లక్ష్మీ పార్వతి




**తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు టీడీపీకి చెంప పెట్టు అని ఏపీ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబుకు తన కొడుకును వారసుడిగా చేయాలన్న ఆశయం పోయిందని, లాక్కున్న పార్టీని అడ్డం పెట్టుకుని కోట్లు సంపాదించుకున్నాడని మండిపడ్డారు. ఇప్పుడు టీడీపీ పార్టీని భూస్థాపితం చేశాడని, ఇక తండ్రీ కొడుకులు పాలు, కూరగాయలు అమ్ముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. తన భర్తకు చేసిన అవమానం ఇప్పుడు వాళ్లకు వచ్చిందని తెలిపారు. సీఎం జగన్ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాడని లక్ష్మీపార్వతి తెలిపారు. నిజమైన ఎన్టీఆర్ అభిమానులైతే ఇకనైనా చంద్రబాబును వదిలేయండని చెప్పారు. టీడీపీ భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించడం కష్టమని తెలిపారు. మరో 30 ఏళ్లు సీఎం జగన్ ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. తన భర్తను అవమానించిన పార్టీ ఉంటే ఏమిటి ఊడితే ఏమిటని ఆమె మండిపడ్డారు. చంద్రబాబు పని అయిపోయిందని, ఆత్మ విమర్శ చేసుకోవడానికి తన మైండ్ కూడా చెడిపోయిందని ధ్వజమెత్తారు. బాబు చేసిన పాపాలు తన కొడుకు రూపంలో శాపంగా మారాయని ఆమె విమర్శించారు.

# వైసీపీకి తిరుగులేని విజయం: మంత్రి ఆదిమూలపు



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీకి తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సీఎంపై రాష్ట్ర ప్రజలకున్న నమ్మకమే ఈ ఫలితాలకు నిదర్శనమన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లే కాదు.. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ఓటర్లు కూడా వైసీపీ వెంటే ఉన్నారు అని రుజువైందని ధీమా వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని పూర్తి విశ్వాసంతో ప్రజలు ఉన్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# అస్సాం గౌరవాన్ని కాపాడతాం : రాజ్‌నాథ్ సింగ్



**బిశ్వనాథ్, ప్రజాపాలన ప్రతినిధి :** అస్సాం గౌరవ, మర్యాదలను ప్రభుత్వం కాపాడుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. భూపేన్ హజారికాను 'భారత రత్న'తో గౌరవించడం రాష్ట్రం పట్ల తమకుగల గౌరవానికి నిదర్శనమని తెలిపారు. శాసన సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ఆదివారం ఆయన బిశ్వనాథ్‌లో జరిగిన ప్రచార సభలో మాట్లాడారు. అస్సాం గడ్డ గౌరవాన్ని కాపాడటానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. సంగీత సామ్రాజ్య చక్రవర్తి భూపేన్ హజారికాకు 'భారత రత్న' పురస్కారాన్ని ప్రదానం చేయడానికి కారణం అదేనని, అస్సాం పట్ల తమకుగల గౌరవానికి ఇది నిదర్శనమని తెలిపారు. అసోం అనే పదం నుంచి వచ్చిన అస్సాం రాష్ట్రం అత్యంత విశిష్టమైనదని చెప్పారు. కామాఖ్య దేవి, బ్రహ్మపుత్ర నది ఉన్న పవిత్ర భూమి అని చెప్పారు. లచిత్ బోర్ఫుకన్ గడ్డపై అడుగు పెట్టడం తనకు గర్వకారణ మని తెలిపారు. పుణే సమీపంలోని ఖడక్‌వస్లాలో ఉన్న నేషనల్ డిఫెన్స్ అకాడమీలో సైన్యంలో చేరే ఉత్తమ క్యాడెట్‌కు బోర్ఫుకన్ ట్రోఫీ ఇస్తారన్న విషయం కొద్ది మందికి మాత్రమే తెలుసునని చెప్పారు. 126 స్థానాలు న్న అస్సాం శాసన సభ ఎన్నికలు మార్చి 27 నుంచి మూడు దశల్లో జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మే 2న జరుగుతుంది.






# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు, ప్రజా పాలన ప్రతినిధి :** జనసేన పార్టీ 7 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర మహిళ సాధికారిక చైర్మన్ రేఖగౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు ఎమ్మిగనూరు పట్టణములోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, బాలింతలకు,బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ సంధర్భంగా నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలమైన 7 సిద్ధాంతాలతో ప్రజల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తూ మార్పుకోసం అడుగు ముందుకేసి నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ రాజకీయ అర్ధాన్ని మారుస్తూ రాబోవు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగులేని శక్తిగా ఎదగడం తధ్యమన్నారు, ఎన్నిక లలో అత్యధికంగా యువతకు ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో ఒత్తిళ్లకు బెదరకుండా ప్రజా సమస్యల సాధన కోసం గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి పనిచేసే దమ్మున్న పార్టీ జనసేన అని గొప్పగా చెబుతామని అన్నారు,

ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు రవిప్రకాష్, ఖాసీం సాహెబ్, వీరమహిళ పద్మావతి, పరశురాం, పాల్గొన్నారు,

### ప్రజా తీర్పును గౌరవిస్తాం

**ప్రజా తీర్పును గౌరవిస్తాం :** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ వార్డుల్లో ఎన్ని అవాంతరాలు ఎదురైన జనసైనికులు ధైర్యంగా పోటీచేసి ప్రజాల్లోకెళ్లారని ప్రజలు ఇచ్చినా తీర్పును గౌరవిస్తూ ప్రజా సమస్యల సాధనకోసం కృషిచేస్తామని వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గట్టిగా పోరాడుతామని తెలిపారు,

# విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర






**విశాఖపట్నం, మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కూర్మన్నపాలెం (స్టీల్ ప్లాంట్ ఆర్చి) వద్ద 31 వ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో స్టీల్ ప్లాంట్ నుంచి ట్రాఫిక్, కన్స్ట్రక్షన్, అండ్ డి అండ్ ఈ, హెఆర్ డి, సేఫ్టీ, యస్ టి ఈ డి, కాంట్రాక్టు వర్కర్స్,కార్యకర్తలు, అధికారులు అధికసంఖ్య లో పాల్గొన్నరు.



అనంతరం వీరినుద్దేశించి కన్వీనర్ శ్రీ జె. అయెాధ్య రావ్ు మాట్లాడుతూ ఈ రోజు జరిగిన పాదయాత్రలో పాల్గొన్న ప్రతీఒక్కరికి పేరుపేరున అభినందనలు తెలిపారు. అలాగే విశాఖ ఉక్కు ను కాపాడుకుంటూనే మన పోరాటం ద్వారా కేంద్ర పై ఒత్తిడి తెచ్చేవిధంగా మన పోరాటం చేయాలని ఆయన వివరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి. ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే ఈ పరిస్థితిలు ఏర్పాడ్డాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని అమ్మేస్తాం లేక మూసేస్తాం అనడం అత్యంత దుర్మార్గం అని ఆయన అన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే పార్లమెంటు సభ్యుడు తమ వ్యతిరేక గళాన్ని విప్పడం ద్వారా ఈ ప్లాంట్ ను కాపాడుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.**



**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** రొంపిచర్ల :- గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రొంపిచర్ల మండలంలో కర్లకుంట గ్రామంలో ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించా రు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలో వినుకొండ యలమందయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను శాసనసభ్యులు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామంలో క్లోరిన్ సమస్యను దృష్టిలో ఉంచుకుని మంచినీటి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నిర్వహకులను అభినందించారు. ముఖ్యమంత్రి జగన్ పరిపాలన వలన రాష్ట్రంలో జరిగిన పంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసిపి అత్యధిక స్థానాల్లోవిజయం సాధించిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న జడ్పీటీసీ ఎంపిటిసి ఎన్నికల్లో వైసిపి విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. టీడీపీ పి కంచుకోటగా ఉన్న ఈ గ్రామంలో వైసిపి గెలవటం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ గ్రామ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ గ్రామంలో మూలనపడి ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్ కు మరమ్మత్తుపనులు చేపట్టి గ్రామస్తులకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దేవళ్ళ కోటేశ్వరరావు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పిల్లి ఓబుల్ రెడ్డి మండల కన్వీనర్ పచ్చవ రవీంద్ర బాబు నాయకులు తాడపనేని అక్కయ్య కురుగంటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# ఘోర రోడ్డు ప్రమాదం.. అయిదుగురు మృతి

### సీఎం జగన్, ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని దిగ్భ్రాంతి



**నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి :** కృష్ణాజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోను లారీ ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు మృత్యువాత పడగా.. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. నూజివీడు మండలం గొల్లపల్లి వద్ద ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను నూజివీడు మండలం లయన్ తండాకు చెందిన కూలీలుగా గుర్తించారు.

కృష్ణా జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరణించిన కూలీల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సీఎం అధికారులతో తెలిపారు.

**సీఎం దిగ్భ్రాంతి :**

కాగా ఆదివారం ఉదయం ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆటోను లారీ ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో మృతిచెందినవారంతా నూజివీడు మండలం లయన్ తండాకు చెందిన కూలీలుగా గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అంతకముందు వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

**ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని విచారం :**

కాగా రోడ్డు ప్రమాదంపై వైద్యారోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో కూలీలు మృతి చెందడం తనను ఎంతో బాధించిందన్నారు. పొట్ట చేతబట్టి బతుకు దెరువు కోసం వెళ్తున్న కూలీలు ఇలా మృత్యువాత పడడం అత్యంత బాధాకరమని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్ధిస్తూ.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 8మంది క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికే పట్టాం కట్టారు : మురళి నాయుడు



**గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-**మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు జగన్ అభివృద్ధికే పట్టాం కట్టారు రాష్ట్ర అభివృద్ధి ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యం అని ఈ ఎన్నికలే నిదర్శనం అని వాల్మీకి నాయకులు మురళి నాయుడు అన్నారు,ఎమ్మిగనూరు మున్సిపాలిటీ వైసీపీ కైవసం చేసుకొనడానికి కారణం పెద్దలు మన ప్రియతమ నేత రైతు ముద్దు బిడ్డ చెన్నకేశవ రెడ్డి మరియు యువనేత ఎర్రకోట జగనన్న వారి కృషి ఎంతో ఉంది అని అన్నారు,రాబోయే మండల ఎన్నికల్లో కూడా ఖచ్చితంగా గోనెగండ్లలో వైసీపీనే కైవసం చేసుకుంటుంది అని అన్నారు




## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(An Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 5-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com



**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !

జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయి కమిటీలలో చేరాలని ఆసక్తి ఉన్నవారు**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంప్రదించగలరు.**

రాష్ట్ర కన్వీనర్ డా॥ ప్రత్యూష సుబ్బారావు 9030644440

కోశాధికారి గురజాల శ్రీనివాసరావు 9441503772

కో॥ కన్వీనర్స్ అడ్మినిస్ట్రేషన్

అమిరిశెట్టి రమాదేవి 9494153247 | గుంజి నరసింహా రావు 7995914086 | నమ్మి అప్పారావు 9440137451 | డా॥ తమనం విజయ కుమార్ 6301825948

కో॥ కన్వీనర్స్

వేల్పుల విజయ్‌కుమార్ 8106588099 | అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376 | పి.ఆర్.నాయక్ 6301413464 | బత్తుల రమణయ్య 7013098631 | ఎస్.పి. పుల్లన్న 9398286877

యం. కమలాకర్ రావు 9393921011 | గుడిమల్లం గిరిధర్ 9701424945 | పాట్నూరి దేవి 9394668555 | సొంటి నాగరాజు 9959488555 | యం.డి. సలీమా 9705298059

**Central Working Committee Members :**

జె.బి. రాజు బహుజన IIS-vrs | కె.ఎల్.ఎస్. అల్‌మెన్ రాజు శూద్ర | చింతపల్లి గురుప్రసాద్

నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్

డా॥ గూడూరు సీతామహాలక్ష్మి 8008840506 | డా॥ పి. పరమ శివన్ 9440077239 | వేల్పుల జెస్సీదేవి | డా॥ ఎం. వెంకటేశ్వరరావు

పి. పార్వతి | అల్లాడి పున్నారావు | పి.యం. రాజు | అమిరిశెట్టి శ్రీధర్

పి. వెంకటలక్ష్మి | ఎనన్. సంధ్య

జై భీమ్ జై పూలే జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 15 మార్చి 2021

# అన్నీ అమ్మేస్తే ప్రజలేం కావాలి?

'ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నదే చావడానికి, కాకపోతే ఇప్పుడా ఇంకొన్ని రోజుల్లోనా అన్నదే''. అంతేకాదు ''సంపద సృష్టికర్తలు కార్పొరేట్లు కాబట్టి వారిని దేశం గుర్తించి, గౌరవించాలి" అని మొదటి సారి పదవీకాలం ముగిసేటప్పుడు ప్రధాని మోడీ విస్పష్టంగా చెప్పారు. దేశ ప్రజలకు ఆ మాటలకు అర్థం అప్పుడు తెలియలేదు. కరోనా విజృంభించిన నేపథ్యంలో లాక్‌డౌన్ కాలంలో 14.40 కోట్ల మంది ప్రజలు తమ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ప్రాణ భయంతో భౌతికంగా గుమికూడలేని పరిస్థితులు. ఈ నిస్సహాయతను తమకు అనుకూలంగా మలచుకొని "ఇప్పుడు కాకపోతే, ఇక ముందు కుదరదు" అన్నారు కేంద్ర పాలకులు. అంటే ప్రజలు తెప్పరిల్లి, చైతన్యవంతులు కాకముందే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అయినకాడికి అమ్మివేయడం, విలీనం చేయడం, మూసివేయాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోగుట్టు విప్పారు.

చమురు కంపెనీలు, కమ్యూనికేషన్ సిస్టమ్స్ ముఖేష్ అంబానీకి, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, ఆహార ధాన్యాల గిడ్డంగులు, బొగ్గు గనులు, అడవులు గౌతమ్ ఆదానీకి ధారాదత్తం చేస్తున్నారు. కరోనా, ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల దుష్ఫలితాల వల్ల దేశ ఆర్థికవ్యవస్థ -24 శాతానికి కుంగిపోయిన తరుణంలోనే ముఖేష్ అంబానీ ప్రపంచ కుబేరులలో 6 నుంచి 4వ స్థానానికి ఎగబాకాడు. అతని వ్యక్తిగత అస్థి రూ. 2,77,700 కోట్ల నుంచి రూ. 6,58,400 కోట్లకు పెరిగింది. అతనికి ప్రతీ గంటకు రూ. 90 కోట్ల సంపద పోగుబడుతున్నది. గౌతమ్ ఆదానీ ఆస్తులు రూ. 2,81,152 కోట్లకు పెరిగాయి. ఇదే సమయంలో దేశంలో ప్రతీ ఏటా 3.50 కోట్ల మంది పిల్లలు పుడుతున్నారు. వారిలో 70 లక్షల మంది మొదటి పుట్టినరోజు జరుపుకోకుండానే పౌష్టికాహార లోపంతో చనిపోతున్నారు. ఎంతటి అమానవీయ పరిస్థితి.

2004 నుంచి ఇప్పటి వరకు పదిహేడేళ్లలో ప్రభుత్వ రంగ కంపెనీలు, సేవా సంస్థలు దేశ ఖజానాకు రూ. 32,99,085 కోట్లను పన్నులు, డివిడెండ్ల రూపంలో చెల్లించాయి. కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపుతో ప్రభుత్వ రంగ సంస్థలకు విస్తరణకు అవకాశం ఇవ్వకుండా, కాంట్రాక్టులు ఇవ్వకుండా సహాయ నిరాకరణ చేసినా 2019-20 లోనే రూ. 1,43,000 కోట్ల నికర లాభలార్జించాయి. ఈ ఆరేళ్ల బిజెపి పాలనలో కార్పొరేట్లకు ఇచ్చిన పన్ను రాయితీలు రూ. 6 లక్షల కోట్లు. ప్రజలు నష్టపోయింది ప్రభుత్వ రంగ సంస్థల వల్ల కాదు. కార్పొరేట్ల వలన అని మనకు అర్థమవుతుంది. కరోనా కాలంలో కుబేరులపై పన్నులు పెంచాల్సి ఉండగా, 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించింది. ఫలితంగా దేశం రూ. 1.45 లక్షల కోట్లు నష్టపోయింది. కానీ ఆదాయపన్ను తగ్గించాలని మధ్య తరగతి ఎంతగా ప్రాధేయ పడినా కేంద్రం కనికరించలేదు.

ప్రభుత్వం వ్యాపారం చేయదు. ఆ పని ప్రయివేటు రంగం చూసుకుంటుందని బాహాటంగానే కేంద్ర పాలకులు చెబుతున్నారు. 100 పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్ నుంచి పీఎస్‌యూలు ఉపసంహరిస్తున్నారు. తాజాగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటీకరించే పనిలో ఉన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగంతో స్థాపించుకున్న స్టీల్‌ప్లాంట్ ...ఎప్పుడూ 200 శాతం లాభాలార్జించేది. అలాంటి సంస్థకు స్వంత గనులు కేటాయించకుండా నష్టాల పాల్జేసి, రూ. 2 లక్షల కోట్ల ఆస్తులున్న ఉక్కు ఫ్యాక్టరీని రూ. 4889 కోట్లకు కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. ఈ విధానాన్ని ప్రజల సంపదను ఆశ్రిత పెట్టుబడిదారులకు దోచిపెట్టడం కాక దేశభక్తి అందామా? భారతీయ రైల్వేలు ఆసియా ఖండంలోనే అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థ. పాసెంజర్ రైళ్లలో ప్రజలు చౌకగా ప్రయాణిస్తూ తమ జీవనోపాధిని వెతుక్కుంటున్నారు. ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైళ్ల ద్వారా వేల కోట్ల రూపాయల లాభాలార్జిస్తున్నది. పాసెంజర్ రైళ్ల నష్టాలు చూపించి రైళ్లను ప్రయివేటీకరిస్తున్నారు. అంతేగాక... నాలుగు వ్యూహాత్మక రంగాలను మినహా అన్నింటిని వదిలించుకుంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వీటిలో కూడా రూ. 1.75 లక్షల కోట్ల రూపాయల విలువ గల పబ్లిక్‌సెక్టార్ యూనిట్ల (పీఎస్‌యూఎస్) ఉపసంహరణ జరిగింది. 2020-21 లక్ష్యం రూ. 2.10లక్షల కోట్లు.

ఇలావుండగా, దేశ సంపద, సహజ వనరులు తరిగిపోతున్నాయి. అవి ముఖేష్ అంబానీ, గౌతమ్ ఆదానీ వంటి కొద్ది మంది కార్పొరేట్ల ఆధీనంలోకి పంపించబడుతున్నాయి. 70 కోట్ల మంది ఆధారపడిన వ్యవసాయాన్ని సైతం వారికి అప్పగించడానికే మూడు వ్యవసాయ చట్టాలు, నూతన విద్యుత్ విధానం తెచ్చింది కేంద్రం. ప్రభుత్వ విధానాలు పూర్తిగా అమలైతే ఆహార ధాన్యాల ధరలు, నిత్యావసర సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోతాయి. మార్కెట్ శక్తులే నేడు పెట్రోల్, డీజిల్ ధర లను నియంత్రించినట్టుగా అన్నింటినీ అవే శాసిస్తాయి.

'వాళ్ళు కలలను దొంగిలిస్తున్నారు- నేనెలా ప్రశాంతంగా నిద్రపోగలను, వాళ్ళు భారత దేశాన్ని అమ్మేస్తున్నారు- నేనెలా నిశ్శబ్దంగా ఉండగలను? అవును శపథం చేస్తున్నాను-నేనీ దేశాన్ని అమ్మనివ్వను' అని 2014 ఎన్నికల కాలంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టమని దేశ ప్రజలకు మోడీ పిలుపునిచ్చారు. ప్రజలు దానికి అనుగుణంగా తీర్పునిచ్చారు. ఇప్పుడు అదే పిలుపును దేశాభిమానులు ఇస్తున్నారు. స్పందించాల్సింది మళ్లీ ప్రజలే.

# బహుజన రాజ్యాధికార మార్గదర్శి కాన్షీరామ్..

## (నేడు కాన్షీరాం జయంతి సందర్భంగా)



అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని మరణించేవరకు పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరామ్. పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న అంబేద్కర్ కలలను నిజం చేసినవాడు కాన్షీరామ్. ఆరు దశాబ్దాల భారతదేశ రాజకీయాలును ఒక మలుపు తిప్పి ఆధిపత్య కులాల పెత్తనాన్ని నిరోధించడానికి బహుజన కులాలను సమీకృతం చేసి పీడిత కులాలకు రాజ్యాధికార రుచిని చూపించినవాడు కాన్షిరా మ్. సామాజిక మార్పుకోసం తన జీవితాంతం కాన్షిరాం కృషి చేశారు. పెరియార్, సాహుమహారాజ్, పెరియార్, అంబేద్కర్, పూలేలస్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకుని ఉద్యమ బాటపట్టారు. బహుజనుల వైపు నిలిచి, వారికి రాజ్యాధికారం రుచి చూపించారు. అంబేడ్కర్ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్ళిన దార్శనికుడు కాన్షిరావ్. అంబేడ్కర్ ఆలోచనావిధానమే దేశానికి శరణ్యమని చాటిచెప్పారు. పంజాబ్ రాష్ట్రంలోని రోఫార్ జిల్లా, కావాస్ పూర్ గ్రామంలో 1934 మార్చి 15న జన్మించాడు. తండ్రి హరిసింగ్, తల్లి బిషన్ సింగ్ కౌర్. కాన్షీరామ్ చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ కలిగి ఉండడం, స్వాభిమానం, ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం కలిగి ఉండేవాడు. చదువులోను ముందుండేవాడు. 1956లో డెహ్రాడూన్ స్టాఫ్ కాలేజీలో ఉన్నత విద్యాభ్యాస శిక్షణ అనంతరం డెహ్రాడూన్ లోని భారతీయ వైజ్ఞానిక సర్వే విభాగంలో ఉద్యోగ జీవితం ప్రారంభించారు. 1959లో పూనే లోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలటరీ ఎక్స్ ప్లోజివ్స్ సంస్థలో పరిశోధన అధికారిగా నియమితులయ్యారు ఒక రామదాసీ చమర్ కులంలో పుట్టి సైంటిస్ట్ గా ఎదిగి తన లక్ష్యాన్ని నిర్దేశించుకున్న అసమాన్య వ్యక్తి కాన్షీరామ్. అంబేద్కర్ గురించి తీవ్రంగా ఆలోచించడం ప్రారంభించిన ఆయన అంబేద్కర్ సామాజిక, రాజకీయ జీవితాన్ని లోతుగా అధ్యయనం చేశారు. కుల నిర్మూలన పుస్తకం కాన్షీరామ్ ను తీవ్రంగా ప్రభావితం చేసింది. 1963లో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలటరీ ఎక్స్ ప్లోజివ్స్ నందు పనిచేస్తున్న కాలంలో దీనాబానా అను నాల్గవ తరగతి ఉద్యోగిని బర్తరఫ్ చేయడాన్ని కాన్షీరామ్ తీవ్రంగా ప్రతిఘటించి ఆందోళన ప్రారంభించారు. ఆయన చేసిన చట్టబద్ధ పోరాటం వల్ల దీనాబానాను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఒక దళిత స్త్రీని ఉద్యోగంలోకి తీసుకోవడానికి వివక్ష చూపుతుంటే ఆయన ఉద్యోగంలోకి చేర్చడానికి పోరాటం జరిపారు. ఈ రెండు ఘటనలు కాన్షీరామ్ లో పోరాటం స్ఫూర్తిని నింపాయి. తమ జాతిజనులకు ఏదో చేయాలనే తపన పెరిగింది. అంబేద్కర్ నడిపిన ఉద్యమాలను, గ్రంథాలను శోధించడం, పరిశీలించడం ప్రారంభించిన కాన్షీరామ్ అంబేద్కర్ తో పాటు మహాత్మ జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి వంటి నాయకుల పోరాటాలను అధ్యయనం చేశారు. పీడిత ప్రజలు కులాలుగా, ఉపకులాలుగా విడిపోయి ఉండటం వల్ల రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, ఈ చిన్న చిన్న సమూహాలను బహుజన సమూహంగా మారిస్తే అధికారం చేజిక్కించుకోవడం సాధ్యమవుతుందని గ్రహించిన కాన్షీరాం దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని, ప్రజలను చైతన్యం చేయాలని దృఢసంకల్పానికి వచ్చాడు. కుల ప్రాతిపదికన అస్తవ్యస్తంగా ఉన్న సమాజాన్ని మార్చడానికి, నిజాయితీతో కూడిన సమరశీల శక్తిగా ఎదగడానికి బ్రహ్మచర్యం పాటించాలని కఠిన నిర్ణయం తీసుకున్నాడు. కాన్షీరామ్ కి పెళ్లి చేయాలని కుటుంబం నిర్ణయిస్తే బహుజన సమాజమే నా కుటుంబం అని, అంబేద్కర్ చేపట్టిన మహోన్నత సామాజిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం నా జీవిత లక్ష్యం అని, నా కుటుంబ సభ్యులందరూ నేను చనిపోయినట్లు భావించాలని 1965లో తల్లిదండ్రులకు ఉత్తరం రాశారు. దళితుల విముక్తే లక్ష్యంగా ఒక భుజాన సంచితో, పాత సైకిల్ తో కాళ్లకు చెప్పులు లేకుండా ఊరూరా కరపత్రాలు పంచుతూ ఆకలి దాహం మరచిపోయి అనేక ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. విద్యార్థులను, ఉద్యోగులను పోగేసి మీటింగులు పెట్టి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని వారితో పంచుకునేవాడు. కాన్షీరామ్ ఆలోచనా విధానాన్ని నచ్చిన ఉద్యోగులు కాన్షీరామ్ వెంట నడవడానికి సిద్ధపడ్డారు. బోధించు, పోరాడు, సమీకరించు అనే నినాదంతో 1978, డిసెంబర్ 6న 'బామ్ సెఫ్'ను స్థాపించాడు. ఎస్సి, ఎస్టి, ఓబీసీ, మైనారిటీ ఉద్యోగులను ఏకం చేసి దోపిడీకి గురవుతున్న తమ జాతి ప్రజల రుణం తీర్చుకోవడమే ధ్యేయంగా ఏర్పడింది. 'పే బ్యాక్ టు సొసైటీ' అనే నినాదంతో సమాజానికి విద్యావంతులైన ఉద్యోగులు తమ మేధస్సును, డబ్బును, ప్రతిభను అందించాలని కాన్షీరామ్ కోరారు. కాన్షీరామ్ కోరిక మేరకు ఎంతో మంది ఉద్యోగులు 'బామ్ సెఫ్' కార్యక్రమాలలో పాల్గొని సమాజ అభివృద్ధికి కృషి చేశారు. 1981 డిసెంబర్ 6న ప్రజలను పోరాటం వైపు నడపడానికి డి.ఎస్.ఎస్.ఎస్.ఎస్ (దళిత సోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి)ను స్థాపించాడు. ఇందులో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత చేరారు. రాజ్యాధికారం కొరకు కృషి చేయండి అని అంబేద్కర్ చెప్పిన మాటలు గుర్తు చేస్తూ యువతను చైతన్య పరుస్తూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సమానత్వం కోసం సైకిల్ ర్యాలీ నిర్వహించి బాబా సాహెబ్ ఆశయ సాధకుడిగా చరిత్రలో నిలిచాడు. "మన టిక్కెట్లు మనమే ఇచ్చుకుందాం మన ఓటు మనమే వేసుకుందాం" అనే ఉద్దేశంతో 1982లో హర్యానా, ఢిల్లీ, పంజాబ్, జమ్మూ కాశ్మీర్ ఎన్నికలలో దళిత్ సోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి పాల్గొని పోటీచేసిన పార్టీలలో నాలుగవ స్థానాన్ని సాధించింది. ఎన్నికలలో బహుజనులు పూర్తిగా మద్దతు తెలిపారు. బహుజనులకు ఒక రాజకీయ పార్టీ అవసరాన్ని తెలుపుతూ ప్రచారం చేశాడు. 1984 ఏప్రిల్14న అంబేద్కర్ జయంతి నాడు లక్షలాది ప్రజల ముందు కాన్షీరామ్ పార్టీ పేరు బహుజన సమాజ్ పార్టీ, ఎన్నికల గుర్తు ఏనుగును ప్రకటించాడు. పులే ఉద్యమం నుండి బహుజన సమాజ్ పేరును, అంబేద్కర్ ఉద్యమం నుండి నీలి జెండా, ఏనుగు గుర్తును తీసుకున్నట్లు ప్రకటించారు. 1984 నుండి జరిగిన ఎన్నికలలో బిఎస్పి తన అభ్యర్థులను నిలబెడుతూ జాతీయ పార్టీలకు గట్టిపోటీని ఇస్తూ ముందుకు సాగింది. 1989లో బిఎస్పి ఉత్తరప్రదేశ్లో రెండు లోకసభ, 13 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుంది. 1993 ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో బిఎస్పి ,ఎస్పి సంకీర్ణకూటమి విజయం సాధించి ములాయం సింగ్ ప్రభుత్వంలో బీఎస్పీ సభ్యులు మంత్రులుగా ఉండడం దేశ ప్రజలను ఆశ్చర్యంలోకి నెట్టడమే కాక బ్రాహ్మణీయ శక్తులుకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. బహుజన సమాజ్ పార్టీని జాతీయ పార్టీగా తీర్చిదిద్దడంలో కాన్షీరామ్ నిరంతరం శ్రమించి విజయం సాధించాడు. రాజకీయ పార్టీల మద్దతుతో మాయావతి ముఖ్యమంత్రిని చేశారు. దేశంలోని అతిపెద్ద రాష్ట్రానికి మాయావతిని ముఖ్యమంత్రి చేయడం మామూలు విషయం కాదు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన కాన్షీరామ్ కే అది చెల్లింది. బహుజన ఉద్యమానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ జేబులో చిల్లి గవ్వ కూడా లేని నిరుపేద కాన్షీరావ్. తనకోసం ఏమీ కొనుక్కునే వాడు కాదు. తనది కాని డబ్బు లోంచి పైసా కూడా ఖర్చు చేసేవాడు కాదు. జేబులో ఐదు పైసలు లేకుండా జాతి జనుల కోసం పోరాటం చేసిన యోధుడు. ఉద్యమం పట్ల తన జాతి పట్ల తనకున్న నిబద్ధత ముందు " లేమి" ఓడిపోయింది. 1988 సెప్టెంబర్ 17 పెరియార్ జన్మదినాన సామాజిక పరిణామ ఉద్యమంగా ప్రారంభించాడు. 1988లో భారతీయ శరణార్థి ఆందోళన ఉద్యమం చేపట్టారు. వ్యవసాయ కూలీల కోసం కిసాన్ మజ్దూర్ ఉద్యమం, అదేవిధంగా సఫాయి మజ్దూర్ ఆందోళన, భాగీదారి ఆందోళన వంటి ఉద్యమాలు నడిపారు. క్రింది కులాల వారిని చైతన్య పరుచుకోవాలని రాజకీయ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా సైకిల్ ర్యాలీలు చేశారు. "బహుజన హితం బహుజన సమాజ్ పార్టీ ద్వారానే'' అనే నినాదంతో 1989 మార్చి 15న ఢిల్లీలో గొప్ప బహిరంగ సభ, ప్రదర్శన నిర్వహించి బహుజనులకు హక్కులు ఎంత అవసరమో పాలకులకు తెలిసేలా చేశాడు. "మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకుంటే గద్దె దిగిపోండి" అనే నినాదంతో 1989లో ఉద్యమం చేశాడు. ఇలా అనేక ఉద్యమాలు చేసిన కాన్షీరాం బహుజనుల్లో ధైర్యం నింపాడు. ఓటు ఒక పోరాట సాధనం దాన్ని అమ్ముకోవడం తమను తాము అమ్ముకోవడం అవుతుందని, బహుజనులు ఓటును పదునైన ఆయుధంగా వాడి అధికారంలోకి రావాలి అని, పదవులు ముఖ్యం కాదు బహుజన సమాజ నిర్మాణమే నా కర్తవ్యం అని, రాజ్యాధికారం ద్వారానే బహుజనులకు భద్రత ఉంటుందని కాన్షీరామ్ చెప్పేవా రు. అక్టోబర్ 9, 2006న కాన్షీరామ్ కి తీవ్రమైన గుండె పోటు రావడంతో అదే రోజు రాత్రి మరణించారు. అంబేద్కర్ తర్వాత ఆయన వదిలివెళ్లిన ఉద్యమ స్ఫూర్తిని భుజాలకెత్తుకొని అణగారిన ప్రజల కోసం పోరాడిన వ్యక్తి మాన్యశ్రీ కాన్షీరావ్. మనువాద రాజకీయ పార్టీలను, నాయకులను ఎదు ర్కొని భారత రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని బలహీన వర్గాలు, పీడిత వర్గాలు ఆయన వేసిన పునాదులను ఆసరాగా చేసుకొని రాజ్యాధికార దిశగా కృషి చేయాల్సి ఉంది.

-వాసిలి సురేష్
9494615360

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**రాజుపాలెం, ప్రజా పాలన ప్రతినిధి :** వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో ఆదివారం బీరవల్లి పాయ గ్రామానికి చెందినపెమ్మ రామాంజనేయులు ప్రమీల ఆర్థిక సహకారంతో మధ్యాహ్నం పూట ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస రావు గారు బీరవెల్లి పాయ సర్పంచ్ పసుపులేటి సాంబశివరావు గారు వై సర్పంచి పసుపులేటి వెంకట స్వామి గారు రాజుపాలెం సర్పంచ్ పులి బండ్ల అశోక్ కుమార్ గారు మాజీ ఎంపీటీసీ పాలవాయి ఆదినారాయణ ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. సెల్ నెంబర్ 9989006620/8500613950/ 9493158820

## పేకాట రాయుళ్ళపై మెరుపు దాడులు

–8 ద్విచక్రవాహనాలు సీజ్ ..... ఎస్సై రామకృష్ణ



**ఘంటశాల, ప్రజాపాలన ప్రతినిధి :** కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై ఎస్సై తలారి రామకృష్ణ తమ సిబ్బందితో మెరుపుదాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులోనికి తీసుకున్న సంఘటన మండల పరిదిలోని చిలకలపూడిలో చోటుచేసుకుంది. ఎస్సై రామకృష్ణ అందించిన వివరాల మేరకు మండల పరిదిలోని చిలకలపూడి గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని చాకచక్యంగా పట్టుకుని అదుపులోనికి తీసుకోవటం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి 8 ద్విచక్రవాహనాలు, ఒక పందెం పుంజు, రెండు కోడికత్తులు, రూ. 1200 నగదును స్వాదీన చేసుకున్నట్లు ఎస్సై తలారి రామకృష్ణ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పర్చినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## జూట్ ఉత్పత్తులను వాడుదాం పర్యావరణాన్ని కాపాడదాం

. – ఎంపిడివో ఉషారాణి



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** గత వారం రోజులుగా స్థానిక పెదింటమ్మ ఆలయ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న జూట్ ఉత్పత్తులు తయారీ ఉచిత శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు ఎంపిడివో ఉషారాణి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. ఉత్పత్తులు తయారీకి ప్రోత్సహం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్ ను సంస్థ డైరెక్టర్ జిఎస్సార్ కృష్ణ, ఎంపిడివో ఉషారాణి, బొమ్మనబోయిన సాంబయ్య ఇ పోలీస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యూట్ బాగ్ల ప్రదర్శన జరిగింది యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ వారిచే శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి ఆ సంస్థ డైరెక్టర్ జి .యస్ .ఆర్ .కృష్ణ , ఎం .పి .డి .ఓ , బి .సాంబియ్య , ఇ .పోలీస్ రావు పాల్గొని శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు పంపిణీ చేశారు.

## ఎన్నికల ఫలితాలలో వైసీపీ ప్రభంజనం : నరాలశెట్టి ప్రకాష్



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** ఈరోజు రాష్ట్రంలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో వైఎస్సార్సీపీ పార్టీ అత్యధిక స్థానాలలో మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను గెలుపొందటతో ఆనందం వ్యక్తపరుస్తూ, లిముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపుతూ,గుంటూరు జిల్లా బాపట్ల పట్టణం వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు అధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా కాల్చిలి, రథం బజార్లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేసి పట్టణ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మన మున్సిపాలిటీ ఎన్నికలలో కూడా అన్ని వార్డులు వైఎస్ఆర్ సీపీ ఘనవిజయం సాధించి లిముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతికి బహుమతిగా అందజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.





# విద్యా రంగాన ఖిల్లా.. గుంటూరు జిల్లా

- బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల 74 వ వార్షికోత్సవ వేడుకల్లో కోన రఘుపతి
- చరిత్రపుటల్లో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్న బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల కోన రఘుపతి
- ఎందరో ఆణిముత్యాలను అందించిన విద్యా నిలయంగా బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల కోన రఘుపతి





**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** విభిన్న రంగాలకు ఖిల్లాగా ఉన్న గుంటూరు జిల్లా విద్యారంగాన అప్రతిహతంగా ముందుకు దూసుకెళ్తుందని శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. తాను చదువుకునే రోజుల్లో జిల్లాలో మొత్తం 13 పాఠశాలలు ఉంటే తాజాగా కొన్ని వేల పాఠశాలలు విద్యారంగాన విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల 74 వ వార్షికోత్సవ వేడుకల్లో ఉప సభాపతి కోన రఘుపతి తో కలిసి డాక్టర్ ఉమ్మారెడ్డి పాల్గొన్నారు. చరిత్రపుటల్లో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్న బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఎందరో ఆణిముత్యాలను అందించిన విద్యా నిలయంగా విరాజిల్లుతుందని శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా అవుతున్న తరుణంలో వచ్చే ఏడాది ఈ పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు జిల్లా కేంద్రంలో జరువుకునే దిశగా పూర్వ విద్యార్థులు సిద్ధమవ్వాలని డాక్టర్ ఉమ్మారెడ్డి పేర్కొన్నారు. పాఠశాల పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పాఠశాల చరిత్ర పదికాలాల పాటు పదిలంగా ఉండేలా, ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యేలా పూర్వ విద్యార్థులు తమ వంతు కీలక బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పాఠశాల పూర్వ విద్యార్థులను గుర్తించి ప్లాటినం జూబ్లీ కి వారంతా హాజరయ్యేలా ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని డాక్టర్ ఉమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో చదివిన మహనీయులను స్మరించుకుంటూ భావి తరాలకు వారి చరిత్ర తెలియజేయాలని కోరారు. తాజాగా వివిధ హోదాల్లో ఉన్న పాఠశాల పూర్వ విద్యార్థులను సత్కరించడం ద్వారా ఈ పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసించినందుకు ఒక పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నానని డాక్టర్ ఉమ్మారెడ్డి అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్లాటినం జూబ్లీ నాటికి ఈ పాఠశాల అగ్రగామి విద్యాసంస్థగా ఆవిష్కృతం కాబోతుందని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్ట్ ఏలేశ్వరపు నరసింహారావు, వ్యవసాయ కళాశాల రిటైర్డ్ అసోసియేట్ డీన్ డాక్టర్ పీవీ కృష్ణయ్య, డాక్టర్ పి.సి.సాయిబాబు, బాబునాగేంద్ర, ఉమ్మారెడ్డి వెంకట రామారావు, ఆర్.ఎన్.వర్మ, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కేతిరెడ్డి కలెక్టర్ చంద్రుడుకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ఉద్యమాన్ని ఉధృతంచేస్తాం

### డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ డిమాండ్



**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** అనంతపురం జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడుపై ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దళిత జాతినికిం చపరచడమేనని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు. ఈరోజు స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ కాలనీలో జరిగిన విలేకర్ల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కలెక్టర్ గా గంధం చంద్రుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆదర్శప్రాయమైన నిర్ణయాలు తీసుకుంటూ అనంతపురం జిల్లాను అభివృద్ధిచేసేందుకు అహర్నిశలు కష్టపడటం జిల్లాలోని వెనుక బడిన కులాల పేర్లతో పిలిచే వాడలను అంబేద్కర్ ,జగజ్జీవన్ రామ్ ,పూలే నగర్ లుగా 480 పల్లెలకు నామకరణ చేయించారని ప్రభుత్వ హాస్టళ్ళను ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చి అంతర్జాతీయ బాలికా దినోత్సవం రోజున బాలికను ఒకరోజు కలెక్టర్ గా నియమించి స్వయంగా భారత ప్రధాని నరేంద్రమోడీ చే ప్రశంసలందుకున్నారని పల్లెలలో నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామ స్థాయిలోఉన్న సమస్యలను అక్కడే పరిష్కారానికి కృషిచేసి కేంద్ర వ్యవసాయశాఖామంత్రి తోమర్ చే పిఎం కిసాన్ అవార్డు అందుకుని దేశంలోనే ఉత్తమ కలెక్టర్ గా గుర్తింపుతెచ్చుకొని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చే పలుమార్లు ప్రశంసలను అందుకున్నారని నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులను చదివి టికెట్ కలెక్టర్ ఉద్యోగాన్ని వదలి కష్టపడి చదివి కలెక్టర్ అయిన గంధం చంద్రుడును పనికిమాలిన కలెక్టర్ అని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని కలెక్టర్ గా గంధం చంద్రుడు తీసుకునే నిర్ణయాలు దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఇటువంటి క్రమంలో కలెక్టర్ కు వంచి పేరు రావడాన్ని జీర్ణించుకోలేని కేతిరెడ్డి ఇలా వివాదస్పదంగా మాట్లాడారని తక్షణమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి చేత కలెక్టర్ గంధం చంద్రుడుకే కాక యావత్ దళితజాతికి క్షమాపణ చెప్పించాలని తక్షణమే కేతిరెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయించి పార్టీనుండి సస్పెండ్ చేయాలని ఇటువంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీబీహెచ్ పీయస్ నాయకులు కోటేశ్వరావు,శ్రీనివాసరావు,అజయ్ కుమార్ ,నాగేశ్వరరావు,అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జలధీశ్వరుని దర్శించుకున్న ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు గీతాప్రసాదిని





**ఘంటశాల, ప్రజాపాలన ప్రతినిధి :** మండల కేంద్రమైన ఘంటశాలలో వేంచేసి యున్న శ్రీ బాలపార్వతీ సమేత జలధీశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్య శాఖ సంచాలకులు టి. గీతాప్రసాదిని దంపతులు ఆదివారం దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఏ.పి. హెల్త్ డైరెక్టర్ మాట్లాడుతూ 45 సం॥ల నుంచి 60 సం॥లు వయస్సు కలిగిన వారు వెంటనే కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలనీ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్సు లేవనీ ఈ వాక్సినేషన్ మార్చి 31 తో పూర్తి చేయాలన్నారు. ఈ వాక్సినేషన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ముందుగా ఆరోగ్య శాఖ సంచాలకులకు రుత్వికులు చావల కృష్ణకిషోర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆది దంపతులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామప్రముఖులు జి.వి. రామకృష్ణ, రాధాకృష్ణ, హెల్త్ డైరెక్టర్ గీతాప్రసాదిని, బిహెచ్.ఈ.ఎల్ జనరల్ మేనేజర్ జె.యన్.రావు దంపతులను దుశ్శాలువాలతో సన్మానించి స్వామివారి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది అందె శ్రీనివాసరావు, పార్మాసిస్ట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల గరిష్టానికి కరోనా కేసులు

**న్యూఢిల్లీ :** దేశంలో కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో 25,320 మంది కరోనా బారిన పడ్డారు. కరోనా కేసులు గత మూడు నెలల గరిష్టానికి చేరువయ్యాయి.

ఈ సంఖ్య శనివారం నమోదైన కేసుల సంఖ్యతో పోలిస్తే 1.7 శాతం అదనం. తాజాగా నమోదైన వాటితో ... దేశ వ్యాప్తంగా కరోనా కేసులు 1.13 కోట్లకు చేరుకున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

గత 24 గంటల్లో 161 మంది మృతి చెందగా.. మొత్తంగా 1,58, 607 మంది మృత్యువాత పడ్డారు. దేశంలో యాక్టివ్ కేసులు 2,10,544కు చేరువయ్యాయి. రికవరీ రేటు 96. 82 శాతం నుడి 96. 75 శాతానికి పడిపోయింది.

గత 24 గంటల్లో మహారాష్ట్ర, కేరళ, పంజాబ్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో అత్యధిక కేసులు నమోదవుతున్నాయి. కరోనా మొదలైనప్పటి నుండి మహారాష్ట్రలో అత్యధిక కేసులు నమోదవుతూనే ఉన్నాయి. అక్కడ మళ్లీ వైరస్ విజృంభిస్తుండటంతో..పలు జిల్లాలు లాక్‌డౌన్ దిశగా పయనమౌతున్నాయి.

## నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన




**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం ను కేంద్రం ప్రైవేటుపరం చేయుటకు నిర్ణయము తీసుకున్న విషయము మీద నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు .. విశ్శాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32 మంది ప్రాణ త్యాగం చేసి సాధించిన కర్మాగారాన్ని ప్రైవేటు పరం చెయ్యడం దారుణం అని ,బీజేపీ ప్రభుత్వానికి తెలుగు ప్రజల పట్ల ద్వేషం తప్ప ఏమీ కనబడుట లేదు , కాంగ్రెస్ పార్టీ కష్టపడి పబ్లిక్ రంగ సంస్థ లని స్థాపిస్తే మోడీ షాల ఆర్థిక మిత్రులకు వాటిని అమ్మి ప్రైవేట్ పరం చేయడం హేయమైన చర్య అని ఈ విషయములో అదికార,ప్రతిపక్ష పార్టీలు సరియైన పద్ధతిలో స్పందిచడము లేదు అని కాంగ్రెస్ పార్టీ మాత్రమే నిజాయితీగా పనిచేస్తుంది అని నిన్న పిసిసి అధ్యక్షుడు శైలజ్నాథ్ ఆధ్వర్యములో ఢిల్లీ లో కూడా ఉద్యమము జరగుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమములో సీదా కృష్ణా,ఆర్. శ్రీనివాసరావు, పచ్చి గోళ్ళ సుధాకర్,రవి,నాగేంద్ర,కాశీ,రమేష్,ప్రేమకుమార్,ప్రవీణ్,,శుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఓటింగ్



**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కారంపూడి మండలంలో ప్రశాంతంగా జరిగాయని ఏఈ ఆర్ ఓ తాసిల్దార్ ప్రసాదరావు తెలిపారు కారంపూడి లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 69 లో 39 ఓట్ల ఉన్నాయని అందులో 38 ఓట్లు పోలయ్యాయి అని ఆయన తెలిపారు పోలింగ్ శాతం 97.43 నమోదయినట్లు ఆయన తెలిపారు ఉదయం నుండి సాయంత్రం 4:00 వరకు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగిందని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అని ఆయన తెలిపారు పురుషులు 22 మంది మహిళలు 16 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు అని ఆయన అన్నారు ఓటర్లకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారంపూడి ఎస్సై గల్లా రవి కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు ఎన్నికల తీరును ఎంపీడీవో బి బాలునాయక్ పరిశీలించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తా.. కూకుట్ల లక్ష్మి




**పల్నాడు ప్రతినిధి.ప్రజాపాలన :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలే వైసిపి అభ్యర్థులను గెలిపించాయని సత్తెనపల్లి 20వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన కూకట్ల లక్ష్మి అన్నారు ఈ సందర్భంగా ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సత్తనపల్లి పురపాలక సంఘం లో 20 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేశానని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని ఇది ప్రజా విజయమని ఆమె అన్నారు. వార్డు లలో పోటీచేసిన అభ్యర్థులపై 348 ఓట్ల ఆధిక్యంతో ప్రజలు నన్ను గెలిపించారని ప్రజలకు సేవ చేయడంలో ముందుంటానని ఆమె అన్నారు. తమ వార్డు పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అలాగే ప్రతి ఒక్క పేదవాడికి ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ పథకాలను అందిస్తాం అని ఆమె అన్నారు.ముఖ్యంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేసి పురపాలక సంఘానికి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు తన విజయానికి కృషి చేసిన వార్డు ప్రజలకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు తమకు సీటు కేటాయించి విజయానికి కృషి చేసిన సత్తెనపల్లి శాసనసభ్యులు అంబటి రాంబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు ఇదిలా ఉండగా కూకుట్ల లక్ష్మి విజయం పట్ల వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** పట్టణంలో జనసేన పార్టీ 6 సంవత్సరాలు పూర్తి చేసుకొని 7 వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా అంకాలమ్మ గుడి లో ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి జనసేన పార్టీ నాయకులకి కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కారంపూడి జనసేన నాయకులు కేషనపల్లి కృష్ణబాబు . అఖిల భారత చిరంజీవి యూవత మండల అధ్యక్షుడు ఎస్ ఎమ్ కె. నాయుడు. మారబతుల్లా శ్రీనువాసు. బుసా రామాంజనేయులు. జానీ.. మరియు జనసేన కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు







# చీరాల మున్సిపల్ ఎలక్షన్‌లో, ఆత్మ బంధువు సూరగాని లక్ష్మికి అత్యధిక మెజార్టీ

- ఎమ్మెల్యే కరణం బలరాంని మర్యాదపూర్వకంగా కలిసిన సూరగాని దంపతులు
- పోటాపోటీగా జరిగిన ఎన్నికలలో 816 ఓట్లు మెజారిటీతో ఘన విజయం

**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** ఆపన్నులకు అండగా నిలిచే, సామాజిక సేవాదృక్పథం కలిగిన ఆత్మ బంధువు, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం తపించే, సూరగాని లక్ష్మి కి అత్యధిక మెజార్టీ లభించడం పట్ల, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ తరఫున పోటీ చేసిన పొత్తూరి సుబ్బయ్యకు అక్కడ పోటీ లేకపోవడంతో మెజారిటీ బాగానే వచ్చినా, అత్యంత ఉత్కంఠభరితంగా పోటాపోటీగా జరిగిన, చీరాల మున్సిపల్ ఎలక్షన్‌లో, ఐదోవార్డులో సూరగాని లక్ష్మి కి, వచ్చిన మెజారిటీ చిరస్మరణీయమని, చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. సూరగాని దంపతుల సామాజిక సేవా భావం వారికి ప్రజలకు కరోనా లాక్డౌన్ సమయంలో అందించిన సేవలు, లక్ష్మికి అత్యధిక మెజార్టీని, ప్రజలు అభిమానంతో అందించారన్నారు.

– ఎమ్మెల్యే కరణం బలరాంని మర్యాదపూర్వకంగా కలిసిన సూరగాని దంపతులు

ఎమ్మెల్యే కరణం బలరాంని మర్యాదపూర్వకంగా సూరగాని దంపతులు కలిశారు. ఐదో వార్డ్ వైసీపీ అభ్యర్థినిగా అఖండ విజయం సాధించిన సూరగాని లక్ష్మి ని ఎమ్మెల్యే కరణం బలరాం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, వైసిపి యువనేత కరణం వెంకటేష్ బాబు తదితర వైసీపీ నేతలు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా సూరగాని లక్ష్మి మాట్లాడుతూ, తనను గెలిపించిన ఓటర్ దేవుళ్ళ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ తనను ప్రోత్సహించి, గెలిచేందుకు పూర్తి సహాయసహకారాలు అందజేసిన ఎమ్మెల్యే కరణం. బలరామకృష్ణ మూర్తి కి, వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌బాబుకి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణికి, స్థానిక వైసీపీ నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యర్థినిగా అవకాశం ఇచ్చి, నిరంతరం అండగా ఉంటూ ప్రోత్సాహిస్తున్న,హోమ్‌మినిస్టర్ మేకతోటిసుచరిత, మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆదిమూలపు సురేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికు, వైసిపి అగ్రనేతలు సజ్జల.రామకృష్ణారెడ్డి, విజయ సాయిరెడ్డి, ఎంపీ నందిగంసురేష్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే కరణంబలరామకృష్ణమూర్తి కి, వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌బాబు కి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృత పాణికి, వైసిపి ప్రముఖులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డును ఆదర్శంగా అభివృద్ధి పరిచేందుకు అంకిత భావంతో కృషి చేస్తానని, ఈ సందర్భంగా లక్ష్మి స్పష్టం చేశారు. అనంతరం కృతజ్ఞతాపూర్వకంగా ఎమ్మెల్యే కరణం బలరాంను శాలువా కప్పి, సన్మా నించి కృతజ్ఞతలు తెలియజేశారు.

– పోటాపోటీగా జరిగిన ఎన్నికలలో 816 ఓట్లు మెజారిటీతో ఘన విజయం

వార్డులో 1649 పోలైన మొత్తం ఓట్లు కాగా, సూరగాని లక్ష్మి కి 1177 ఓట్లు రావడం, రెబల్ గా పోటీ చేసిన ప్రత్యర్థిని కి కేవలం 361 ఓట్లు మాత్రమే వచ్చాయి. 816 ఓట్ల మెజారిటీతో ఘన విజయాన్ని లక్ష్మీ దక్కించుకున్నారు .18వ వార్డులో వైసీపీ తరఫున పోటీ చేసిన పొత్తూరి సుబ్బయ్యకు అక్కడ పోటీ లేకపోవడంతో, ఇంచుమించు ఏకగ్రీవం తో సమానంగా 1213 ఓట్లు సాధించారని, కానీ ఐదో వార్డులో అత్యంత ఉత్కంఠభరితంగా పోటాపోటీగా జరిగిన ఎన్నికలలో 816 ఓట్లు మెజార్టీ రావడం నిజంగా వైసిపికి అందించిన అపురూపమైన కానుక అన్నారు

# చీరాల్లో ఆమంచి వర్గం సంచలన ఫలితాలు



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** చీరాల మున్సిపల్ ఎలక్షన్‌లో, ఏకగ్రీవాలతో సహా చీరాల లోని 33వార్డుల లెక్క చూస్తే అధికార వైసిపికి పద్దెనిమిది, వైసిపి రెబెల్స్ కి పన్నెండు, ఇతర ఇండిపెండెంట్లకు రెండు, టిడిపికి ఒకటి లభించాయి. చీరాల్లో ఎక్కడా లేని విధంగా వైసిపి వర్సెస్ వైసిపి పోటీ జరిగింది. టిడిపి నుండి వైసిపిలోకి వచ్చిన ఎమ్మెల్యే కరణంబలరాంకి, మొత్తం కౌన్సిలర్ బి-ఫారాలు చేయడంతో, నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ వర్గీయులు రెబల్స్‌గా పోటీకి దిగారు. ధీటైన పోటీని ఇచ్చి ఆమంచి వర్గీయులు తమ సత్తా చాటుకున్నారు. అధికార పార్టీ హోదా, ఫ్యాన్ గుర్తు, ఎమ్మెల్యే పరపతి, రూలింగ్ పార్టీ పవర్ అన్నీ ఉన్న,కరణం బలరాం వర్గీయులకు పద్దెనిమిది రాగా, ఇవేమీ లేని ఆమంచి వర్గీయులు పన్నెండు గెలవడం,ఆల్ టైమ్ రికార్డ్ అని పరిశీలకులు చెబుతున్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కరణంబలరాం దాదాపు అన్నివార్డుల్లో కూడా ప్రచారం చేశారు. ఆమంచికృష్ణమోహన్ మాత్రం పందిళ్లపల్లె తన నివాసంలో ఉండే చక్రం తిప్పారు. ఆయన కటౌట్ తోనే, వైసీపీ రెబల్ అఖండ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో చీరాల వైసిపి రాజకీయాలు మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది. ఆమంచి తన సత్తా పూర్తిగా చాటుకోవడం తో, వైసిపి అధిష్టానవర్గం ఆయనను భుజం తట్టి ప్రోత్సహించే సూచనలు గోచరిస్తున్నాయి.



– చీరాల మున్సిపల్ పరిధిలోని 33వార్డులకు గాను మూడు వార్డులు ఏకగ్రీవం కావటంతో,30 వార్డులలో మాత్రమే ఎన్నికలు జరిగాయి. ప్రత్యేకంగాపోలైన గమనించాల్సిన అంశమేమిటంటే పోలైన ఓట్లు 30వార్డులలో మొత్తం 46263 కాగా వైసీపీ రెబెల్స్ గా పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థులకు 22,089 అంటే 47.7శాతం పోలవ్వగా, ఎమ్మెల్యే బలపరిచిన వైసీపీ అభ్యర్థులకు మొత్తం మీద 21536 అంటే 46.5శాతం మాత్రమే రావటం గమనార్హం. వార్డులు తగ్గినా, ప్రజాబలం ఎటువైపు ఉందో అర్థం చేసుకోవచ్చు.

# బ్యాంకుల ప్రయివేటీకరణ తిరోగమన చర్య : తులసిరెడ్డి



**వేంపల్లె (కడప) ప్రజాపాలన ప్రతినిధి :** ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న అనేక బ్యాంకులను ప్రయివేటీకరించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించడం తిరోగమన చర్యనని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం చర్య ద్వారా బ్యాంకుల జాతీయకరణ ముఖ్య ఉద్దేశం దెబ్బ తింటుందిఅన్నారు. గతంలో ఉన్నత వర్గాలు పారిశ్రామిక వేత్తలకే పరిమితమైన బ్యాంకింగ్ సేవలను, దేశంలోని రైతులకు, గ్రామీణ ప్రజానీకానికి, పేద మధ్య తరగతి కుటుంబాలకు చేరువా చేయాలన్నా సంకల్పంతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1969 జూలై 19న బ్యాంకులను జాతీయాకరణ చేసినట్లు చెప్పారు. బిజెపి ప్రభుత్వం చర్యతో రాబోవు రోజుల్లో బ్యాంకింగ్ ఉద్యోగాలు తగ్గిపోతాయన్నారు. రైతులు, గ్రామీణులు, పేదలు, మధ్యతరగతి తరగతుల వారికి బ్యాంకింగ్ సేవలు అందవన్నారు. రాబోయే రోజుల్లో సామాన్యులు మైక్రో ఫైనాన్స్ సంస్థలు, వడ్డీ వ్యాపారుల కంబంధ హస్తాలల్లో నలిగి పోతారని చెప్పారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాల దోపిడీ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి సామాన్యులకు అందడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, సహజవాయువు, పప్పు దినుసులు, నూనె, ఆర్టీసీ చార్జీలు, ఇసుక ధర, సిమెంటు ధరలు, టోల్ గేట్ రుసుం లాంటి ప్రతి ఒక్క వస్తువు ధర పెరిగి పోయిందన్నారు.

# ప్రజా మద్దతు మాకే : చిలకలూరిపేట ఎమ్మెల్యే రజిని



- మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- టీడీపీ కుట్ర రాజకీయాలకు కాలం చెల్లింది
- చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా 30 వార్డులు గెలిచాం
- ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు మాదే
- అద్భుతమైన పరిపాలనే అందుకు కారణం
- ఈ గెలుపుతో బాధ్యత మరింతగా పెరిగింది
- చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని

**గుంటూరు. ప్రజాపాలన ప్రతినిధి :** ప్రజా విశ్వాసాన్ని చూరగొనడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిదని, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి మద్దతు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విదల రజిని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే విడదల రజిని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలకలూరిపేటలో 38 వార్డులకు గాను 30 వార్డుల్లో జయకేతనం ఎగురవేశామన్నారు. ఈ విజయం చరిత్రాత్మకమని చెప్పారు. చిలకలూరిపేట చరిత్రలో గతంలో ఏ పార్టీ సాధించలేని గొప్ప విజయాన్ని మున్సిపల్ ఎన్నికల్లో తాము సాధించామని తెలిపారు. ఇది ప్రజలందరి విజయమని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడమంటే ప్రజలు గెలిచినట్లే నని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అద్భుతమైన పరిపాలన వల్లనే ఇంతటి గొప్ప విజయం సాధ్యమైందని చెప్పారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయనడానికి ఈ విజయమే గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని వార్డుల్లో కలిపి 20వేల వరకు మెజారిటీ సాధించామని వెల్లడించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో తాజాగా పసుమర్రు, గణపవరం, మానుకొండవారిపాలెం గ్రామాలను విలీనం చేశామని, ఈ 3 గ్రామాల్లో కలిపి 8 వార్డులు ఉన్నాయని, వీటిలో ఏకంగా 7 వార్డుల్లో అత్యధిక మెజారిటీలతో విజయం సాధించామని చెప్పారు. విలీన గ్రామాల ప్రజలు తమ పంచాయతీలను మున్సిపాలిటీలో కలపడానికి తమ మద్దతును ఓట్ల ద్వారా ప్రకటించారని, విలీనానికి ప్రజా ఆమోదం లభించిందని వెల్లడించారు. విలీనానికి వ్యతిరేకంగా కోర్టులకు వెళ్లిన వారు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బాధ్యత మరింత పెరిగింది

మున్సిపాలిటీలో ఘన విజయం సాధించామని, అయితే ఈ గెలుపు తో తనపై బాధ్యత మరింతగా పెరిగిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తామని పట్టణ ప్రజలకు తాను హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రజలకు కావాల్సిన అన్ని అవసరాలు తీర్చడంలో ఇక ముందు కూడా కృషి చేస్తానని చెప్పారు. తెలుగు దేశం పార్టీ గత ఐదేళ్లపాలనలో చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. ప్రజల సంతోషమే ధ్యేయంగా పనిచేసి భవిష్యత్తులో ప్రతి ఎన్నికల్లోనూ అత్యధిక మెజారిటీతో గెలిచేలా కృషి చేస్తానని చెప్పారు.

## అక్కినేని హీరో బాలీవుడ్ పయనానికి ముహూర్తం



అక్కినేని యువహీరో నాగచైతన్య బాలీవుడ్ కి వెళుతున్న సంగతి తెలిసిందే. అమీర్ ఖాన్ లాల్ సింగ్ చద్దా చిత్రంలో అతడు ఓ కీలక పాత్రను పోషించనున్నారు. తాజా సమాచారం మేరకు అతడు మే నుంచి తన షెడ్యూల్ లో పాల్గొంటాడని తెలుస్తోంది. మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ - నాగచైతన్యపై చిత్రీకరణ సాగనుందని వెల్లడైంది. దీనికోసం నెలరోజుల కాల్షీట్లను చైతన్య ఇచ్చారట. నిజానికి విజయ్ సేతుపతి చేయాల్సిన పాత్రలో చైతన్యకు అవకాశం లభించింది. అతడు కాల్షీట్లు కేటాయించలేని పరిస్థితిలో చైతన్యను ఈ అకాశం వరించిందని ఇప్పటికే కథనాలు వెలువడ్డాయి. ఏదేమైనా సరైన అవకాశం వెతుక్కుంటూ వచ్చింది. నిరూపించుకోవాల్సిన టైమ్ వచ్చిందన్నది అభిమానుల మాట. అమీర్ లాంటి అగ్ర హీరో మూవీ తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న అక్కినేని హీరోపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. సరైన ప్లానింగ్ తో అతడు అక్కడ నిరూపించుకుంటే తన సినిమాలకు పాన్ ఇండియా మార్కెట్ పెరుగుతుందని హిందీ మార్కెట్లోకి చొచ్చుకెళ్లేందుకు లైన్ క్లియరైనట్టేనని ట్రేడ్ లోనూ విశ్లేషిస్తున్నారు. లాల్ సింగ్ చద్దా అమెరికన్ చిత్రం ఫారెస్ట్ గంప్ కి అధికారిక రీమేక్. ఇందులో అమీర్ ఖాన్- కరీనా కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. లాల్ సింగ్ చద్ద ఈ ఏడాది డిసెంబర్ లో విడుదల కానుంది. నాగచైతన్య నటించిన లవ్ స్టోరి త్వరలో రిలీజ్ కి రెడీ అవుతోంది. తదుపరి విక్రమ్ కుమార్ తెరకెక్కిస్తున్న థాంక్యూ మూవీలోనూ అతడు నటిస్తున్న సంగతి తెలిసినదే.

### దర్శకుడికి రాజమౌళి పర్సనల్ మెసేజ్...

## నీ స్థాయి ఇదీ అని కామెంట్.. లీకైన చాట్!



తెలుగు సినిమా ఇండస్ట్రీలో అగ్రదర్శకుడిగా కొనసాగుతున్నారు రాజమౌళి. ఇప్పటి వరకూ తీసిన ప్రతీ సినిమా విజయం సాధించడంతో నెంబర్ 1 దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జక్కన్న.. బాహుబలి తర్వాత ఆయన రేంజ్ ఎవరెస్ట్ ను తాకింది. ఇండియన్ సినిమాలోనే టాప్ డైరెక్టర్ గా నిలిచిన రాజమౌళి క్రేజ్.. విదేశాలకు కూడా విస్తరించింది. అయితే.. తాజాగా రాజమౌళి ఓ దర్శకుడిపై కామెంట్ చేయడం సంచలనంగా మారింది. మలయాళం సినిమా గురించి పరిశీలించినప్పుడు అక్కడ భారీ హంగూ ఆర్భాటాలు పెద్దగా కనిపించవు. కథను బట్టే బడ్జెట్ కేటాయిస్తూ.. సక్సెస్ ఫుల్ సినిమాలను నిర్మిస్తుంటారు అక్కడి మేకర్స్. ఇలాంటి సినిమాగా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన మూవీ దృశ్యం. మోహన్ లాల్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమా ఇండియా వైడ్ గా సంచలన విజయం సాధించింది. దాదాపుగా భారత్ లోని అన్ని సినిమా ఇండస్ట్రీల్లోనూ ఇది రీమేక్ అయ్యింది. తెలుగులో వెంకటేష్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమా ఇక్కడ కూడా అద్భుతమైన సక్సెస్ అందుకుంది. అయితే.. ఈ సినిమా గురించి దర్శకధీరుడు రాజమౌళి తన అభిప్రాయం తెలియజేశారు. అదికూడా.. దృశ్యం దర్శకుడు జీతు జోసెఫ్ కు పర్సనల్ గా మెసేజ్ చేశారు. ఆ స్క్రీన్ షాట్ సోషల్ మీడియాలో కనిపించడంతో వైరల్ గా మారింది. ఇటీవల ఓటీటీలో రిలీజ్ అయిన మలయాళం దృశ్యం-2 అదరగొడుతున్న సంగతి తెలిసిందే. మొదటి పార్టుకు ఏ మాత్రం తగ్గకుండా అద్భుతంగా సాగిన ఈ సినిమా.. అన్ని వర్గాల ప్రేక్షకుల నూ ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో తాను కూడా సినిమా చూశానని దర్శకుడు జీతూకు మెసేజ్ చేశాడు జక్కన్న. "హాయ్ జీతూ.. నేను రాజమౌళిని. ఈ మధ్యనే దృశ్యం-2 చూశాను. ఆ వెంటనే మొదటి పార్టు చూశాను. గతంలో తెలుగు వెర్షన్ చూశాను. ఇప్పుడు మలయాళీ వర్షన్ చూశాను. ఈ సినిమా డైరెక్షన్ స్క్రీన్ ప్లే అన్నీ అద్భుతంగా ఉన్నాయి. మొత్తంగా ఈ చిత్రం అంతర్జాతీయ స్థాయిలో ఉంది. మీ నుంచి ఇలాంటి మాస్టర్ పీస్ లు ఇంకా రావాలని ఆశిస్తున్నా" అని మెసేజ్ చేశాడు. ఈ చాట్ కు సంబంధించిన స్క్రీన్ షాట్ బయటకు వచ్చింది. సోషల్ మీడి యాలో తెగ వైరల్ అవుతోంది.

## టాప్ లెస్ ఫోజుతో టెంప్ట్ చేస్తున్న పాయల్

సోషల్ మీడియా- డిజిటల్ యుగం లో ప్రచారం కోసం కథానాయికలు రకరకాల ఎత్తుగడల్ని ఎంచుకుంటున్నారు. బీచ్ బికినీలు.. స్విమ్ సూట్లు.. అధునాతన వస్త్రధారణ తో భామలు యువతరానికి గాలం వేస్తున్నారు. రకరకాల ఫోటో షూట్ల లో విచిత్రమైన భంగిమలతో కుర్రకారును టెంప్ట్ చేయడమే ధ్యేయంగా భామలంతా చెలరేగు తున్నారు. సోషల్ మీడియాల్లో ఫాలోయింగ్ పెంచుకునేందుకే ఇదంతా. తాజాగా పాయల్ అర్ధనగ్న ఫోజు ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. చూస్తుంటే పాయల్ టాప్ లెస్ గా ఉన్నట్టే కనిపిస్తోంది. కానీ అలా హ్యాట్ ని అడ్డుగోడగా ఉపయోగించుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోని యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు. ఆహాలో అనగనగ ఓ అతిథి సక్సెస్ సాధించాక.. పాయల్ లో మరింత కాన్ఫిడెన్స్ పెరిగిందిట. టాలీవుడ్‌లో ఆశించి నంతగా ఆఫర్లు లేకపోయినా.. ఆర్.ఎక్స్ 100 అజయ్ భూపతి దర్శకత్వంలో ఓ సినిమాలో నటించ నుందని ప్రచారమవుతోంది. ఇంతకుముందు కెనడాకి చెందిన ప్రముఖ సంస్థతో ఓ పంజాబీ సినిమా కోసం ఒప్పందం కుదుర్చుకుని అనంతరం పాయల్ రద్దు చేసుకోవడం సంచలనమైంది. ఒంటరిగా ప్రయాణించి షూటింగ్ కోసం కెనడాలో ఉండాలని మేకర్స్ కోరడంతో ఆ ప్రాజెక్టును పాయల్ కాదనుకున్నారు.



## తెలుగమ్మాయి.. చిట్టి ఫరియాకు మాస్ మహారాజా ఆఫర్..!

ఈవిడ ఏంటి ఇంత పొడవు.. హీల్స్ ఏమైనా వేసిందా? అంటూ ఆరున్నర అడుగుల ప్రభాస్ అంతటివాడే కంగారు పడ్డారు. డార్లింగునే మురిపించిన ఆ అచ్చ తెలుగు హైదరాబాదీ బ్యూటీ ఎవరో చెప్పాల్సిన పనే లేదు. జాతి రత్నాలు ఫేం చిట్టి ఫరియా అబ్దుల్లా తనదైన అందం చక్కని నవ్వు అభినయంతో ఆకట్టుకుంటోంది. ఈ యూట్యూబర్ కం కాలేజ్ అమ్మాయి అనూహ్యంగా పెద్ద తెరపైకి దూసుకొచ్చింది. దర్శకనిర్మాత నాగ్ అశ్విన్ తనని ఓ కాలేజ్ ఈవెంట్లో చూసి జాతిరత్నాలు చిత్రంలో ఆఫర్ ఇచ్చారు. నటించిన తొలి చిత్రం తోనే యువత హృదయాలను గెలుచుకున్నారు. ఆరడుగుల బుల్లెట్టు లాంటి ఈ తెలుగు అందం టాలీవుడ్‌లో వరుస ఆఫర్లను చేజిక్కించుకుంటోంది. తాజా సమాచారం మేరకు మాస్ మహారాజా రవితేజ కొత్త చిత్రానికి సంతకం చేయడానికి ఫరియా సిద్ధమవుతున్నారట.



కథానాయికగా ఆఫర్ వరించిందని తెలిసింది. అయితే ఇప్పటివరకూ ఇంకా ఈ ప్రాజెక్టుకు సంతకం చేయలేదు. ఇంతకుముందు జాతిరత్నాలు సినిమా నుంచి రిలీజైన చిట్టి పాటతో ఫరియా పేరు మార్మోగింది. ఆ వీడియో చూశాకే రవితేజ నిర్మాతలు ఫరియాకు ఆఫర్ ఇచ్చారని తెలిసింది. చూస్తుంటే ఈ చిట్టి జాతిరత్నం నెమ్మదిగా స్టార్ హీరోయిన్ అయిపోవడం ఖాయంగానే కనిపిస్తోంది. తన హైట్ చూసి ఫ్లాటైపోయిన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తనకు ఏదైనా ఆఫర్ ఇస్తారేమో చూడాలి.

## 'పుష్ప'లో ఊర్వశి అందాలు ఊపిరాడనీయవట!



బన్నీ అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'పుష్ప' సినిమాపైనే ఉంది. ఈ సినిమా విశేషాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వాళ్లంతా కూడా ఆత్రుతను కనబరుస్తున్నారు. కథా పరంగా ఈ సినిమా షూటింగు ఎక్కువగా మారేడుమిల్లి .. రంపచోడవరం ఫారెస్టు ఏరియాలో షూటింగును జరుపుకుంటోంది. ఎర్రచందనం స్మగ్లింగ్ గ్యాంగులో సభ్యుడిగా బన్నీ కనిపించనున్నాడు. ఇక అడవీ ప్రాంతంలోని గిరిజన గూడానికి చెందిన యువతిగా రష్మిక మందన అలరించనుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించాడు. సాధారణంగానే సుకుమార్ సినిమాలో ఒక అదిరిపోయే ఐటమ్ ఉంటుంది. ఇక ఈ సారి అడవి నేపథ్యం .. స్మగ్లింగ్ చేసే మాస్ కుర్రాళ్లు దొరికితే ఆయన ఊరుకుంటాడా? అందువలన ఈ సినిమాలోను ఆయన దేవిశ్రీ ప్రసాద్ తో కలిసి ఒక అదిరిపోయే ఐటమ్ ను సెట్ చేశాడట. ఈ స్పెషల్ సాంగ్ కోసం ఆయన 'ఊర్వశి రౌతేలా'ను ఎంపిక చేయడం విశేషం. ఇప్పటివరకూ బాలీవుడ్ తెరపైనే ఉసిరికాయ ముక్కలా ఊరిస్తూ వస్తున్న ఈ పిల్లను మొత్తానికి తెలుగు తెరకి లాగేశాడు. తెలుగులో ఈ పిల్ల మెరిసే తొలి సినిమా ఇదే. ఈ ఐటమ్ సాంగ్ లో ఈ సుందరి వడ్డించే అందాల కోసం కుర్రాళ్లంతా అరిటాకులు పరుచుకుని కూర్చోవడం ఖాయమని అంటున్నారు. సుకుమార్ - దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్లో గతంలో వచ్చిన ప్రతి ఐటమ్ సాంగ్ దుమ్మురేపేసింది. మరిచిపోని మంత్రంలా మాస్ కుర్రాళు ఇప్పటికీ ఆ పాటలు పాడుకుంటూనే ఉన్నారు. 'అ అంటే అమలాపురం' .. 'రింగరింగా' .. 'జిగేలురాణి' వంటి ఐటమ్ సాంగ్స్ మామూలు సందడి చేశాయా? అంతకుమించి 'పుష్ప'లోని ఐటమ్ సాంగ్ ఉంటుందని అంటున్నారు. ఓ రాత్రివేళలో స్మగ్లర్లను పోలీసులు చుట్టుముడుతున్నప్పుడు వాళ్లు ఈ ఐటమ్ సాంగులో మునిగి ఉంటారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఈ ఐటమ్ తో ఊర్వశి తన అందాలతో ఊపిరాడనీయకుండా చేయనుందన్న మాట.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com